విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ

జాపాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడీ కార్డులను అందజేసిన సీఐ

మంచాల, నవంబర్ 4 : మండల పరిధిలోని జాపాల జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం మంచాల సీఐ విద్యార్థులకు ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తున్నదని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమావత్ భీమ్లా నాయక్ సొంత డబ్బులతో విద్యార్థులకు ఐడీ కార్డులను అందజేసినందుకు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై రవీనాయక్, ఉపాధ్యాయులు జయానంద్, లక్ష్మణ్, పుణ్యవతి, శ్రీనివాస్, చందన తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్తుడిపై రౌడీ షీట్

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 4 : అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామానికి చెందిన వాడెపు కార్తీక్ చారి అలియాస్ కిట్టు అనే పాత నేరస్తుడిపై రౌడీషీట్ ఓపెన్ చేసినట్టు సీఐ మన్మోహన్ తెలిపారు. కార్తీక్‌చారిపై దాదాపు ఐదేండ్లలో ఒక్క స్టేషన్‌లోనే ఆరు కేసులు నమోదయ్యాయని చెప్పారు. వాటిలో కొట్టి గాయపరచడం, అడ్డగించి దాడి చేయడం, ఇంట్లోకి చొరబడడం, దోపిడీ, ప్రేమ పేరుతో యువతి వెంటపడటం తదితర కేసులు ఉన్నాయని తెలిపారు. పలు కేసుల్లో కార్తీక్ చారి రిమాండ్ అయి జైలుకు సైతం వెళ్లాడని చెప్పారు. ఇతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోగా.. మళ్లీ నేరాలు చేస్తుండటంతో రౌడీషీట్ ఓపెన్ చేసినట్టు తెలిపారు.

ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ

కేశంపేట, నవంబర్ 4 : ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని షాద్‌నగర్ రూరల్ సీఐ లక్ష్మీరెడ్డి కోరారు. సీఐ ఆధ్వర్యంలో కేశంపేట పోలీసులు శనివారం మండలంలోని సంగెం, కొత్తపేట, సంతాపూర్ గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు ప్రలోభాలు, బెదిరింపులకు లొంగకుండా ఎన్నికల నియమావళి ప్రకారం ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వరప్రసాద్, సిబ్బంది, కేంద్ర బలగాల పోలీసుల పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600. NT-320535

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం॥లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999. NT-320244-All

HOUSE FOR SALE

★ New House for Sale: 2BHK, Shadnagar, Bypass Road, 140 Sq.yards, Ready to move @ 46,00,000/-. Ph: 7780577647. NT-314413

NAITHI - కన్‌స్ట్రక్షన్

★ ఇంటి నిర్మాణ రంగంలో 20 సం॥ అనుభవం. ఇంటి ప్లానర్స్, ఇంజనీర్స్, మేస్త్రీలు కలిగి, మెటీరియల్‌తో SFT. రేటుకు ఇంటి నిర్మాణం చేసి ఇవ్వగలము. వాస్తు ప్రకారం మీరు కోరుకున్న విధంగా ఇల్లు కట్టి ఇవ్వగలము. సం॥ 9000896874. NT-316214

KIDNEY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580. NT-320707

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి

షాద్‌నగర్, నవంబర్ 4: చేపల వేటకు చెరువులోకి వెళ్లిన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడలో జరిగింది. గ్రామానికి చెందిన చిన్ని కృష్ణ (46) దినసరి కూలీగా, వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇందులో భాగంగానే గ్రామ సమీపంలో ఉన్న చెరువులోకి చేప వేటకు వెళ్లారు. అక్కడే ప్రమాదవశత్తు చెరువులో పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇబ్రహీంపట్నం : మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైస్‌చైర్మన్ యాదగిరి తదితరులు

ఇబ్రహీంపట్నంరూరల్ : పోచారంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కృపేశ్, వైస్‌ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి తదితరులు

ప్రగతిని చూసి ఆశీర్వదించండి

■ కారు గుర్తుకు ఓటేస్తేనే మరింత అభివృద్ధి ■ గ్రామాల్లో జోరుగా ఇంటింటి ప్రచారం

ఇబ్రహీంపట్నం, నవంబర్ 4 : నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతున్నది. సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని కోరుతున్నారు. కారు గుర్తుకు ఓటేస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల యాదగిరి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అందాయని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాచారం : గీత కార్మికుడిని ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నల్లవెల్లి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మంచిరెడ్డికి మద్దతుగా..

ఇబ్రహీంపట్నంరూరల్ : ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని 14గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉప్పరిగూడలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాంరెడ్డి, పోచారంలో ఎంపీపీ కృపేశ్, పోల్కంపల్లిలో సర్పంచ్ ఆండాళు యాదగిరి, ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గరాములు, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

యాచారం : మండలంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. నల్లవెల్లి, మేడిపల్లి, మల్కీజ్‌గూడ, తక్కళ్లపల్లి, చింతపట్ల, మంథన్‌గౌరెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచార శనివారం జోరుగా కొనసాగింది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్ని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కారుగుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడానికి ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని నాలుగోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్, రాములు, యాదయ్యగౌడ్, శంకర్, అబ్బయ్య, వెంకటేశ్, గోపాల్ పాల్గొన్నారు.

మంచిరెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు

తుర్కయాంజాల్ : మున్సిపల్ పరిధి మన్నెగూడలోని ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీలో శనివారం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు కందాడి సురేందర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, బూత్ కన్వీనర్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేశ్, బీఆర్ఎస్ నాయకులు తిరుమల్‌రెడ్డి, కృష్ణ, మురళి, విష్ణు, సంజీవ తదితరులు పాల్గొన్నారు. కమ్మగూడలో వార్డు అధ్యక్షుడు గుండ్ల రాజీరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రమావత్ కల్యాణ్ నాయక్, నాయకులు మోహన్‌గుప్తా తదితరులు బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజూగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. శనివారం పెద్దఅంబర్‌పేటలోని ఐదో వార్డులో పార్టీ సీనియర్ నాయకుడు చెరుకూరి జగన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్‌కు మరోసారి ఓటేయాలని కోరారు. మరోవైపు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కంచర్ల సత్యనారాయణరెడ్డి, పిల్లి నగేశ్, బాలకృష్ణారెడ్డి, ఎండీ సత్తార్, ఇర్ఫాన్ ఆధ్వర్యంలో పెద్దఅంబర్‌పేటలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సిద్ధం చేశారు. ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఎనిమిదో వార్డులో పలు కాలనీల ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనం, వివిధ వార్డుల్లో చేరికలు ఉంటాయని చెప్పారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్య కార్యకర్తలు మరింత కష్టపడి పనిచేయాలని, బీఆర్ఎస్‌తోనే బంగారు భవిష్యత్తు సాధ్యమని చెప్పారు.

మ్యానిఫెస్టోను వివరిస్తూ..

ఆదిబట్ల : ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకున్నది.గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ పెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి మంచిరెడ్డి కిషన్‌డ్డిని గెలిపించాలని కోరుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రచార రథాలు గ్రామాల్లో తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నాయి. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఆదిబట్ల, మంగల్‌పల్లి, బొంగుళూరు, చింతపల్లి గూడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

మంచాల : ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని నాలుగోసారి బీఆర్ఎస్ జెండా ఎగుర వేస్తామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగయ్య, దిలీప్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ : మన్నెగూడ ఎన్ఎస్ఆర్ నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

పెద్దఅంబర్‌పేట : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆదిబట్ల : కొంగరకలాన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు